




# సామాజిక సేవలో ఎండీఆర్ ఫౌండేషన్

- ముస్లింలకు రంజాన్ తోఫా
- మహిళలకు చీరల పంపిణీ
- ప్రజా సేవలో ముందుంటాం

**పటాన్‌చెరు, మార్చి 29(సిరి న్యూస్):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా, చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, పటాన్‌చెరు లయన్స్ క్లబ్ ఫౌండర్ జైపాల్ ముదిరాజ్, ఎండిఆర్ ఫౌండేషన్ కోఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ తో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ రంజాన్ అనేది త్యాగం, భక్తి, సహనానికి ప్రతీకని తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు మా వంతు సహాయం అందించేందుకు గత ఎనిమిది సంవత్సరాలుగా సేవలం దిస్తున్నామని తెలిపారు. ఎండిఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ఉంటుందన్నారు. ఈ పవిత్ర మాసం మీకు శాంతి, ఆనందం, ఆరోగ్యాన్ని అందించాలని కోరారు. మున్ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తాము సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి

- సంగారెడ్డి అదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి, మార్చి 29 ( సిరి న్యూస్ )** .యాసంగి ధాన్యం కొనుగోలు కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ మాధురి అధ్యక్షతన సహకార శాఖ ,ఐకెపి, రవాణా, పోలీసు, రెవెన్యూ ,వ్యవసాయ శాఖ, అధికారులతో రైస్ మిల్లర్లు, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో 2024-25 సంవత్సరానికి జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. 195 కేంద్రాలు దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం , 21 కొనుగోలు కేంద్రాలు సన్నరకం దాన్యం కోసం ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు . 93 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ ఆధ్వర్యంలో, ఐకెపి ఆధ్వర్యంలో 89 కొనుగోలు కేంద్రాలు , డిసిఎంఎస్ ఆధ్వర్యంలో 33 కొనుగోలు కేంద్రాలు ,ఒక కొనుగోలు కేంద్రాన్ని ఎఫ్ఎస్ సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాసంగిలో జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సంజీవ్ రావు , డిసి ఎస్ఓ, శ్రీనివాస్ రెడ్డి డీఎస్ఓ, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ , జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి , ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో మనపిల్లలను చేర్చాలి

- సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, మార్చి 29 ( సిరి న్యూస్ )** మన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని, బడిబాట కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సహకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కోరారు . ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశమందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు, పాల్గొని జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరును సమీక్షించారు. సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ , వెనుకబడిన తరగతుల, గిరిజన , దళిత వర్గాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు ,కేసుల పరిశీలన, కులవృత్తుల అభివృద్ధి, ఆర్థిక సహాయ పథకాల పురోగతి. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు తీసుకుంటున్న చర్యలు. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల నిర్వహణపై సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ,సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ , వెనుకబడిన తరగతుల, గిరిజన , దళిత వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు . సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు. ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ అమలు. స్టైఫండ్, ఉపకార వేతనాల పంపిణీ , అమలులో సాంకేతిక సమస్యలు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన భూముల రక్షణ, అక్రమ ఆక్రమణలను అరికట్టి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . సంక్షేమ హాస్టళ్లలో ఆహార నాణ్యతపై సమీక్ష. అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల ఆరోగ్య సంరక్షణ. తనికీలు నిర్వహించాలని అన్నారు .ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలు, బాధితులకు ప్రభుత్వ పరంగా సహాయం, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, విచారణలో పారదర్శకత, బాధితులకు న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు . ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవరెడ్డి , జిల్లా సాంఘికసంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి , జిల్లావెనుకబడినతరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్ , ఆర్డీఓలు ,డీస్పీలు , జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .